# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

## మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, రంగారెడ్డి జిల్లా

నం. 359/అ/2020 తేదీ: 04. 09.2020

రంగారెడ్డి జిల్లాలోని (7) ఐ సి డి యస్ ప్రాజెక్టుల పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మరియు మినీ అంగన్వాడీ టీచర్ల పోస్టులు భర్తీచేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి. వివిధ ఖాళీలు మరియు వాటి అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలకోసం https://www.wdcw.tg.nic.in వెబ్ సైట్ ను సందర్శించగలరు. ధరఖాస్తులు తేదీ: 05/09/2020 నుండి 18/09/2020 సా. 5.00 గంటల లోపు ఆన్ లైన్ లో మాత్రమే ధరఖాస్తులు స్వీకరించబడును.

| క్రమ. సం | ప్రాజెక్ట్ పేరు | అంగన్వాడీ టీచర్ పోస్టుల ఖాళీలు | అంగన్వాడీ ఆయాపోస్ట్ ఖాళీలు | మినీ ,అంగన్వాడీ టీచర్ పోస్ట్ ఖాళీలు |
|---|---|---|---|---|
| 1 | ఆమనగల్ | 3 | 7 | 8 |
| 2 | చేవెళ్ల | 4 | 35 | 3 |
| 3 | హయత్ నగర్ | 5 | 26 | 0 |
| 4 | ఇబ్రహీంపట్నం | 4 | 15 | 1 |
| 5 | మహేశ్వరం | 6 | 29 | 1 |
| 6 | శేరిలింగంపల్లి, | 11 | 33 | 1 |
| 7 | షాద్ నగర్ | 8 | 29 | 3 |
| | మొత్తం: | **41** | **174** | **17** |

ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు చేయడానికి గాని, మార్పులు చేయడానికి గాని జిల్లా కలెక్టర్, చైర్మన్, రంగారెడ్డి జిల్లా గారికి పూర్తి అధికారము గలదు.

సం/-

వి . అమోయ్ కుమార్, IAS

జిల్లా కలెక్టర్ /చైర్మన్

రంగారెడ్డి జిల్లా

04/09/2020

జిల్లా సంక్షేమాధికారిణి,

మ.శి.వి. మరియు వ.వృ.శాఖ

రంగారెడ్డి జిల్లా

# Child Development Project Officers Contact Details of Rangareddy District

| Sl.No | Name of the CDPO | Name of the Project | Contact Number | Email. ID |
|---|---|---|---|---|
| 1 | Smt.B. Sakkubai | Amangal | 9440814573<br>8790094236 | icdsamangal@gmail.com |
| 2 | Smt. M. Shobha Rani | Chevella | 9440814538<br>9063175100 | cdpochevella@gmail.com |
| 3 | Smt.K.Vineetha Devi | Hayathnagar | 9440814543 | cdpohayathnagar@gmail.com |
| 4 | Smt. G. Shanthisree | Ibrahimpatnam | 9440814542 | ibpcdpo@gmail.com |
| 5 | Smt. Shabana Hussain | Maheshwaram | 9491051761,<br>9963660548 | cdpomaheshwaram@gmail.com |
| 6 | Smt. G.Laxmibai | Shrelingampally | 8106425509 | cdposlpy@gmail.com |
| 7 | Smt. K.Nagamani | Shadnagar | 9440814558 | cdpoicdsshad@gmail.com |

04/09/2020
District Welfare Officer
Dept. for Women Children Disabled & Sr. Citizens
Ranga Reddy District

**తెలంగాణ ప్రభుత్వం**

**పత్రికలో ప్రచురించవలసిన నోటిఫికేషన్**

**జిల్లా సంక్షేమాధికారిణీ, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ**

**సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకం, రంగా రెడ్డి జిల్లా**

**నోటిఫికేషన్ నెం. 1/A/2017, తేది: 04.09.2020**

**అనుబంధం – I**

విషయం: మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, రంగారెడ్డి జిల్లా - 7 ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు మరియు మినీ అంగన్ వాడీ టీచర్లు పోస్టులు భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థినుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్/విడుదల చేయడం – గురించి.

* * * *

రంగారెడ్డి జిల్లాలోని 7 ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు కార్యాలయ పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్ వాడీ టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థినుల నుంచి ఆన్‌లైన్ లో దరఖాస్తులు కోరబడుతున్నాయి. వివిధ ఖాళీలు మరియు వాటి అర్హతల కు సంబందించిన పూర్తి వివరాల కోసం ఈ http://wdcw.tg.nic.in వెబ్ సైట్ ను సందర్శించాలి.

**అనుబంధం – II**

I. **ఖాళీల వివరాలు:**

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | ప్రాజెక్టు పేరు | మండలం పేరు | ఖాళీ పోస్టుల వివరము | | | అంగన్ వాడి హెల్పర్ | మినీ అంగన్ వాడీ టీచర్ | రిజర్వు చేయబడిన కేటగిరీ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | గ్రామ పంచాయతీ పేరు | అంగన్ వాడి కేంద్రం పేరు | అంగన్ వాడి టీచర్ | | | |
| | | | | | | | | | |

## అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు

1. అభ్యర్థిని తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణురాలయి ఉండాలి.
2. తేదీ: 01.07.2020 నాటికి అభ్యర్థిని కనీస వయస్సు21 సం,,లు నిండి 35 సం,,లు దాటి ఉండరాదు.
3. జనరల్ కేటగిరీలో దరఖాస్తు చేసుకునే అభ్యర్థినులు నోటిఫికేషన్ విడుదలైన నాటికి 21 సంవత్సరాల వయస్సు నిండి 35 సంవత్సరాల వయస్సు మించకుండా ఉండాలి.
4. అభ్యర్థిని తప్పనిసరిగా వివాహితురాలై ఉండాలి.
5. అభ్యర్థిని తప్పనిసరిగా స్థానికంగా ఆ గ్రామ పంచాయతీ లో నివసిస్తూ ఉండాలి.

6. ఎస్.సి., ఎస్.టి. కి కేటాయించబడిన అంగన్ వాడి కేంద్రాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థినులు తేదీ: 01.07.2020 నాటికి 21 – 35 సం. వారు లేకపోతే 18 సంవత్సరాలు నిండిన వారు కూడా అర్హులే.
7. ఎస్.సి. కి కేటాయించబడిన అంగన్ వాడి కేంద్రాలకు అదే గ్రామ పంచాయతీకి చెందిన అభ్యర్థినులు అర్హులు.
8. ఎస్.సి. కి కేటాయించబడిన అంగన్ వాడి కేంద్రాలకు అదే హ్యాబిటేషన్ కి చెందిన అభ్యర్థినులు అర్హులు.
9. ఎస్.టి. కి కేటాయించబడిన అంగన్ వాడి కేంద్రాలకు అదే గ్రామ పంచాయతీకి కు చెందిన అభ్యర్థినులు అర్హులు.
10. ఎస్.టి. కి కేటాయించబడిన అంగన్ వాడి కేంద్రాలకు అదే హ్యాబిటేషన్ కు చెందిన అభ్యర్థినులు అర్హులు.
11. మున్సిపాలిటీ పరిధి లో అప్లై చేసుకునేవారు అదే వార్డ్ లో నివాసము కలిగిన అభ్యర్థినులు అర్హులు.

**ఈ క్రింద తెలుపబడిన వికలాంగులైన అభ్యర్థినులు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చు.**

I. వినికిడి పరికరాన్ని ఉపయోగించి వినగలిగిన వారు.

II. అంధత్వం ఉన్నప్పటికి (ESCORT) ఇతరుల సహాయం లేకుండా విధులు నిర్వర్తించుకోగలిగిన వారు.

III. కాళ్ళు, చేతులకు సంబందించిన అంగ వైకల్యం కలిగినప్పటికి పూర్వ ప్రాధమిక విద్యను నేర్పుటకు గాని, పిల్లల సంరక్షణ గాని ఎలాంటి ఆటంకం లేకుండా చేయగలిగినవారు.

**జతపరచవలసిన ధృవ పత్రాలు (Scanned Copies)**

1. పుట్టిన తేది / వయస్సు దృవీకరణ పత్రం.
2. కుల దృవీకరణ పత్రం.
3. విద్యార్హత దృవీకరణ పత్రం (పదవ తరగతి మార్కుల జాభితా).
4. నివాసస్థల దృవీకరణ పత్రం.
5. అంగవైకల్యం కలిగిన వారు వైద్యాధికారి దృవీకరణ పత్రం.
6. వితంతువు అయితే భర్త దృవీకరణ పత్రం.
7. అనాధ అయితే అనాధ సర్టిఫికేట్.

దరఖాస్తుతో పాటు తగు దృవీకరణ పత్రాలు గెజిటెడ్ అధికారి చేత అటెస్టేషన్ చేయించి తేది: **18.09.2020** సాయంత్రం 5.00 గం.ల లోపు ఈ క్రింద తెలిపిన ఆన్‌లైన్ లింక్ ద్వారా సమర్పించాలి. ఈ నోటిఫికేషన్ ను పూర్తిగా రద్దు పరచడానికి గాని, మార్పులు చేయడానికి గాని ఈ క్రింద సంతకం చేసిన అధికారి వారికి పూర్తి అధికారం ఉంది.

04/09/2020

జిల్లా సంక్షేమాధికారిణి,

మ.శి.వి. మరియు వ.వృ.సం,శాఖ

రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.